జాతీయ దినపత్రిక

Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :361 పేజీలు 8 వెల : 5 శనివారం 20 సెప్టెంబర్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారిఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజీ |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...


గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## ప్లాస్టిక్ నిషేధంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పిస్తాం



అమరావతి: రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం ఉందని.. క్షేత్రస్థాయిలో అది సరిగా అమలు జరగడం లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు. "ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి చాలా నష్టం జరుగుతోంది. అసెంబ్లీలో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు జరగడం లేదు. ఫ్లెక్సీలను కూడా నిషేధించాలి. కానీ.. చాలా మంది ఉపాధి కోల్పోతారని ఆలోచిస్తున్నాం. బయోడీగ్రేడబుల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చ జరగాలి. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు.

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం



- భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది
- డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి
- ఉమ్మడి ఏపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా
- నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా
- నదుల అనుసంధానానికి తాము సిద్దంగా ఉన్నాం
- నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి: నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయికి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 903 కోట్ల

రూపాయలు ఖర్చు చేస్తే, కప÷ు ఆ ప్రాజెక్ట్ ను నిలిపి వేసింది... ఏ పని చేసినా ఈ ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేస్తాము... కరువు జిల్లా గా ఉన్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు 1996 వ సంవత్సరం లో పునాది వేశాను.. 4306 కోట్ల ఖర్చు చేసాము,మరొక 2059 కోట్లు- ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేది... కానీ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం హడావుడి గా ప్రారంభించింది.. ప్రకాశం పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వచ్చే ఏడాది జులై వరకు పూర్తి చేస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది.



2వ

# హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర



- తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి
- పెట్టుబడులను సాదారంగా ఆహ్వానిస్తున్నాం
- భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి

2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ : సీఎం రేవంత్‌రెడ్డి

సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు

ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం

కెసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి

కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు

మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి వ్యాఖ్యలు

సిఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్



2వ

# అరచేతిలో వైకుంఠం చూపించి..

- ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు
- మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు
- అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్



2వ

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

- రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం
- మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను ప్రారంభించిన సీతక్క



# యూరియా కోసం బారులు.. రైతుల మధ్య తోపులాట

కారేపల్లి: ఖమ్మం జిల్లా కారేపల్లిలో యూరియా కోసం వేలసంఖ్యలో రైతులు బారులు తీరారు. ఐదు రోజులుగా యూరియా సరఫరా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. లారీ లోడు యూరియా వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా రైతులకు అధికారులు కూపన్లు ఇచ్చే ప్రక్రియ చేపట్టారు. దీంతో కారేపల్లి మండలంలోని 41 పంచాయతీల నుంచి 3వేలకు పైగా రైతులు కూపన్ల కోసం క్యూలైన్లలో నిలుచున్నారు. ఈ క్రమంలో పలుమార్లు తోపులాట చోటుచేసుకుంది. రైతులకు సర్దిచెప్పేందుకు పోలీసులు ఇబ్బందులు పడ్డారు.

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన



హైదరాబాద్:ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, ఊ÷ఔ-ఐషశి సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టు-కున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు- చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను కోటీ-శ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు- వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటు-ంబం, సమాజం సంతోషంగా ఉంటు-ందని అన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీ-శ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.

# హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర



న్యూఢిల్లీ: దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 'రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ

విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

హైదరాబాద్: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించింది.

# అరచేతిలో వైకుంఠం చూపించి..



హైదరాబాద్: అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్‌ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిందని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

న్యూఢిల్లీ: స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్‌ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్‌ఎస్‌కే వెళు_న్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్‌ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది

ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్‌ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. - టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు-రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు-చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్‌ఆర్‌ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను

హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు-చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.మర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ-అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్య మంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్య మంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు : హరీశ్‌రావు

హైదరాబాద్: కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ - మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.

పండుగలకు వస్తే ప్రజలకు పాపమైంది: హరీశ్‌రావు

పండుగలు వస్తే ప్రజలకు పాపమైంది అన్నట్టుగా ప్రజల నుంచి భారీగా దండుకునేందుకు ప్రజలు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హరీశ్‌రావు మండిపడ్డారు. దీనిలోభాగంగా దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల



దోపిడీ..

ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి? అని హరీశ్‌రావు నిలదీశారు.

# దేశంలో నీటియాజామన్య లోపం

## ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి

న్యూఢిల్లీ: వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు

నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# దుబ్బాక మండలంలో కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూడ్



దుబ్బాక మండలం లోని రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి, స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్, కార్యక్రమంలో భాగంగా పిఎచ్ సి చేస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రత్యేకమైన వైద్య నిపులనచే జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, ఆప్తాల లిస్ట్, దంత వైద్యులు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధుల, మానసిక వైద్య నిపుణులు ద్వారా 14 రకాల ఆరోగ్య సేవలు అందిస్తారనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. అలాగే ఆయా గ్రామాల ఏ ఎన్ ఎం మరియు ఆశాలు మీ గ్రామంలో మహిళలను ఈ కార్యక్రమానికి వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే జిల్లా మొత్తం పి ఎచ్ సి లలో అక్టోబర్ 2 వరకు నిర్వహించే కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మీ ఆరోగ్యాన్ని బాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పి ఎచ్ సి లో అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓపికగా మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.

మండలం లోని రామక్కపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు 25 శాంక్షన్ కాగా 18 గ్రౌండింగ్ 7 ఇల్లు కట్టుకోడానికి సుముఖంగా లేమని లెటర్ ఇచ్చి నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. బరిగే లక్ష్మీ ఇతర నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకోవాలని ఎలాంటి ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులకు తెలిపి పరిష్కారం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆర్ఎంఏవై యాప్, లో అప్లోడ్ చేసిన ప్రక్రియ వేగవంతం చెయ్యాలనీ పంచాయతీ సెక్రటరీనీ ఆదేశించారు. దుబ్బాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంన్నీ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఇందిరమ్మ ఇల్లు మండలంలో 395 శాంక్షన్ అయ్యాయని 301 మార్కింగ్ చేశామని ఎంపిడిఓ కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు కట్టుకొని వారినుండి లెటర్ తీసుకొని పేరు తొలగించాలని తెలిపారు. ఇంటి నిర్మాణంలో ఆయా గ్రామాల్లో రోజు వారి ప్రోగ్రెస్ కనిపించాలని ఇంటి నిర్మాణం పూర్తయ్యేవరకు పర్యవేక్షణ చెయ్యాలని, అలాగే పిఎం ఏ వై, యాప్ లో అప్లోడ్ ప్రక్రియ పక్కా ప్రణాళికతో 100% పూర్తి చెయ్యాలని ఏంపిఓ నరేందర్ రెడ్డి నీ ఆదేశించారు. అలాగే దుబ్బాక మున్సిపల్ లో 346 శాంక్షన్ కి గాను 224 మార్కింగ్ అయ్యాయని అధికారులు తెలపగా ఇంటి నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ నీ ఆదేశించారు.

మండలంలోని లచ్చపేట గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో సర్వే నిర్వహించి చదును చెయ్యాలని హద్దులు పాతాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్ సంజీవ్, ఎంపీఓ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు ఉన్నారు.

# ఏపీలో మారిన దసరా సెలవుల తేదీలు..

మంత్రి లోకేశ్ కీలక ప్రకటన




కడప( బ్రహ్మంగారి మఠం) ఉదయం ప్రతినిధి

ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని

రెండు రోజుల ముందుగానే సెలవులు ప్రారంభం కానున్నాయని

ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ప్రకటన శుక్రవారం చేశారు.

ఏపీలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది దసరా సెలవుల తేదీలలో మార్పు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే రెండు రోజుల ముందే, అంటే ఈ నెల 22 నుంచే సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ విషయాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. "పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాం" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

వాస్తవానికి, విద్యాశాఖ ముందుగా జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉన్నాయి. అయితే, తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అదనంగా రెండు రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబర్ 3న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# వైద్యవిద్య విక్రయంపై వైకాపా ఉగ్రరూపం

రాయచోటి, సెప్టెంబర్ 19: (ఉదయం ప్రతినిధి )



రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్రంలో వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయడంపై వైకాపా ఉగ్రరూపం దాల్చింది శుక్రవారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మెడికల్ కళాశాలను వైకాపా ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సందర్శించి కళాశాల ఎదుట ధర్నా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూలిబాబు మెడి'కిల్'పై తమ పార్టీ ఉక్కుపిడికిలి. బిగించిందన్నారు.మెడి 'కల'ను చిదిమివేస్తారా? అది ప్రశ్నించారు.వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కోసం చేస్తున్న ప్రయత్నాల ను ఖండించారుప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు గత జగన్ ప్రభుత్వం కృషి. చేసిందన్నారుప్రతి జిల్లాలోనూ అత్యాధునిక వైద్యం అందించాలన్న లక్ష్యంతో 17 మెడికల్ కళాశాల ల నిర్మణాలకు వైయస్ జగన్ అడుగులు వేయడం జరిగిందన్నారుజగన్ హయాంలోనే 7 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి,5 కాలేజీలలో అడ్మిషన్లు..వివిధ దశలలో 10 కళాశాలలు ఉన్నాయని వివరించారుచంద్రబాబు రాగానే ప్రైవేటీకరణ కు కుట్ర.లేపారని విమర్శించారుదేశంలో మెడికల్ కళాశాలలో ఎక్కడా పిపిపి విధానం లేదని తేల్చి చెప్పారుచంద్రబాబు చెపుతున్న నిధుల కొరత కథ నాటకనేనంటూ అన్నమయ్య జిల్లా ప్రజలు వజమెత్తుతున్నారని చెప్పారు చంద్రబాబు హయాంలో ఒక్క మెడికల్ కళాశాల లేదు...ఒక్క మెడికల్ సీటు పెంచలేదన్నారులివైఎస్ జగన్ కృషితో 2550 మెడికల్ సీట్లు వస్తుంటే..వాటిపై కూటమి నేతల దుష్ప్రచారాలు. చేశారని ఆరోపించారుపేద, మధ్య తరగతికి వైద్యవిద్య, ఉచిత సేవలు దూరం అవుతాయని ఆవేదన. వ్యక్తం చేశారులివైద్యకళాశాలల పీపీపీ ప్రక్రియను తక్షణం విరమించు కోవాలని డిమాండ్ చేశారుకూటమి ప్రభుత్వంపై ఆగ్రహజ్వా లు వెలువెత్తుతున్నా యన్నారుఅయినవారికి దోచిపెట్ట డమే చంద్రబాబు నైజమని వైఎస్ఆర్ సిపి నేతలు, విద్యార్థులు యువత, మండిపడుతు న్నారన్నారువైద్యకళాశాలల పైవేటీకరణ పై అన్నమయ్య జిల్లా మదనపల్లె లో నిరసనల హోరెత్తయిప్రభుత్వ వైద్యవిద్య పరిరక్షణే ధ్యేయంగా వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో చేపట్టిన చలో మదనపల్లె మెడికల్ కళాశాల భారీ సక్సెస్.. అయిందని పేర్కొన్నారు.సీఎంచంద్రబాబు మెడి'కిల్'పై కుట్రపూరిత వైఎస్సార్ సీపీ ఉక్కుపిడికిలి బిగించింది. పేదింటి బిడ్డలకు వైద్య విద్య భారం కాకూడదని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో గత ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా 17 నూతన వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా మదనపల్లె లో రూ.470 కోట్లతో 95 ఎకరాలలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. చాలా వరకూ నిర్మాణ పనులు జరిగాయి. కూటమిపాలన రావడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఏడాదన్నరగా పనులు సాగలేదు. ఇక.. నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పట్లోనే 5 కళాశాలలను ప్రారంభించారు. ఆ సమయంలోనే ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరడంతో పరిస్థితిఒక్కసారిగా మారిపోయింది. పేదల ఆశలపై నీళ్లు జల్లుతూ సీఎం చంద్రబాబు 'పబ్లిక్ అండ్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పీపీపీ)'ని తెరపైకి తీసుకొచ్చారు. రాష్ట్రంలో 10 కళాశాలలను ప్రైవేటీకరణ చేసే చర్యలకు ఉపక్రమించారు. ప్రైవేట్ చేతుల్లోకి మెడికల్ కళాశా లలు వెళితే పేద విద్యార్థులు ఆ వైద్య కళాశాలల గుమ్మం ఎక్కలేని పరిస్థితి తలెత్తనుండడంతో పాటు వైద్యం ఖరీదవుతుందని, ఇది సమాజానికి మంచిది కాదని భావించిన వైఎస్సార్ సీపీ పోరాటాలకు సిద్ధమైంది. ఇప్పటికే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే నేడు శుక్రవారం యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో మదనపల్లె మెడికల్ కాలేజ్' కార్యక్రమం భారీ సక్సెస్ అయ్యింది.పాల్గొన్న వైఎస్ఆర్ సిపి నేతలు.వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి,మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాద రెడ్డి, మాజీ ఎంఎల్ఏ దేశాయి తిప్పారెడ్డి, పుంగనూరు నియోజక వర్గ నేతలు శ్రీనాధ రెడ్డి, అనూషరెడ్డి, మాజీ ఎంఎల్ సి నరేష్ కుమార్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు భూమన అభినయ్ రెడ్డి,రాష్ట్ర ప్రచార అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి తదితర నేతలు 17 నియోజక వర్గాల నుండి హాజరు అయ్యారు. భనన నిర్మాణాలను పరిశీలన.నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కళాశాల భవనాలను నేతలు పరిశీలించారు.ప్రధాన భవనం వద్ద బైటాయింపు.ప్రభుత్వంపై నిరసనహోరు. మిన్నంటిన నినాదాల జోరు.నిర్మాణదశలో ఉన్న ప్రధాన భవనం వద్ద విద్యార్థులు, యువకులతో కలిసి వైఎస్ఆర్ సీపీ నేతలు బైఠాయించి, ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ప్రభుత్వానికివ్యతిరేకంగా నినాదాల హోరెత్తింది. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వెంటనే రద్దు చేయాలి, పేదల కలలు- ప్రభుత్వ కళాశాలలు, పేదలకు దూరంగా వైద్యం..బాబు బినామీలకు నైవేద్యం, అన్నీప్రయివేటీకరణ చేస్తే ప్రభుత్వమెందుకు, అందరికీ వైద్య విద్య- అందరికీ వైద్యం, జగనన్న ఇచ్చిన17 మెడికల్ కళాశాలల వరాన్ని కూటమి ప్రభుత్వం కార్పొరేట్ కు తాకట్టుపెడుతోంది అంటూ పెద్దఎత్తున నినదించారు. ఈ కార్యక్రమంలోరాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్,మాజీ డీసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్ పి టిసి గొర్ల ఉపేంద్రా రెడ్డి,లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేశ్ రెడ్డి, రాయచోటి పట్టణ వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ నవాజ్ ఖాన్, చిన్నమండెం మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,కౌన్సిలర్లు కొలిమి ఛాన్ బాష,జానం రవీంద్ర యాదవ్,బిసి సెల్ విజయ భాస్కర్, వాసుదేవ రెడ్డి, వాయల్పాటి ఆనంద కుమార్ రెడ్డి,సయ్యద్ అమీర్,జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, యువజన విభాగపు జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, నియోజక వర్గ అధ్యక్షుడు రెడ్డి కుమార్, సోషియల్ మీడియా రంగాని వినోద్ కుమార్ నాయుడు,నరేష్ స్వామి, రాచపల్లె మహేశ్వర రెడ్డి, అయోధ్యాపురం పవన్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సగినాల శివ శంకర్, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, మల్లూరు మహేశ్వర రెడ్డి, సర్పంచ్ జగన్నాథ్ రెడ్డి,ఎంపిటిసి వెంకటప్ప, సమీర్, ఆంజనేయులు,రాఘువ,ముని తదితరులు పాల్గొన్నారు.మెడికల్ కళాశాలలపై మాట్లాడుతున్న వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

# పశువులకు గాలి కుంటి వ్యాధి టీకా ఎంతో కీలకం

జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వి. జయరాజు

ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు / హుకుంపేట, సెప్టెంబర్ 19:



పశువులకు గాలి కుంటి వ్యాధి టీకా ఎంతో కీలకం అనిజిల్లా పశుసంవర్ధక అధికారి డా. వి. జయరాజు అన్నారు.సెప్టెంబర్ 19వ తేదీ శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలోని గిడిగపుట్టు, పతిమామిడి గ్రామాలలో గాలి కుంటి వ్యాధి టీకా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ వి. జయరాజు ప్రత్యక్షంగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం కాపాడటంలో %ఖీవీణ% టీకా ఎంతో కీలకమని, ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా ఈ టీకా వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పశువులకు సమయానికి టీకాలు వేయడం వల్ల వ్యాధులు రాకుండా నిరోధించగలమని, అలాగే పశుసంవర్ధక రంగంలో రైతులు నష్టాలను తప్పించుకోవచ్చని ఆయన వివరించారు.డాక్టర్ వి. జయరాజు స్థానిక పశువైద్య సిబ్బందిని అభినందిస్తూ, ప్రతి గ్రామంలోనూ ఈ టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. రైతులు కూడా సక్రమంగా స్పందించి తమ పశు వులను టీకా కోసం తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు చురుకుగా పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో అమెరికా న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ డి. మర్ఫీ ఢిల్లీలో సమావేశమయ్యారు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



వివిధ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చలు జరిపారు. విద్య, గ్రీన్ ఎనర్జీ, వినోద పరిశ్రమ ప్రత్యేకంగా సినిమా రంగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి మెట్రో, పట్టణ రవాణా, మరియు మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్ వంటి కీలక అంశాలు చర్చలో ప్రస్తావనకు వచ్చాయి.తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం చేపడుతున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ, ఫార్మా రంగాలు సహా రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక ప్రాధాన్యతలను పేర్కొన్నారు.

ఈ సమావేశంలో న్యూజెర్సీ ప్రథమ మహిళ శ్రీమతి టామీ మర్ఫీ తో పాటు న్యూజెర్సీ రాష్ట్ర ప్రతినిధులు, తెలంగాణ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పండుగలు వస్తే చాలు దండుకోవడమేనా? ఆర్టీసీ ఛార్జీలపై హరీశ్‌రావు ఫైర్.!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



దసరా సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయబోతున్నట్లు ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదిగా కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు చేశారు.

పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం.

అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ, ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది పండుగ సంబురం లేకుండా చేస్తున్నది. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్ గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి




ఉదయం న్యూస్ అల్లూరి

జిల్లా పాడేరు సెప్టెంబర్ 19:పెండింగ్ లో ఉన్నా స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ 6,400 కోట్లు విడుదల చేయాలనీ, కూటమి ప్రభుత్వం తీసుకున్నా పి పి పి విధానం అమలు వెనక్కి తీసుకోవాలని తదితర సమస్యలు పరిష్కరం చేయాలనీ ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు డిమాండ్ చేస్తూ ఐ టి డి ఏ ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించి, కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు వి. కృష్ణ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు.పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జిఓ నెం.77 ను వెంటనే రద్దు చేయాలన్నారు. పి పి పి విధానంలో10 మెడికల్ కాలేజీలు కార్పెట్ వ్యక్తులకు లీజుకి ఇవ్వడాన్ని తక్షణమే విరమించుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. చదువు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల వారు ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు పడలేదు అవి పడితేనే మీకు సర్టిఫికెట్లు అందజేస్తామని కళాశాల యాజమాన్యులు తెలియజేస్తున్నారు.. కళాశాలల్లో నడుపుకోవాలన్నా కూడా పాఠాలు చెప్పే అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలి అలా ఉన్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




# స్వచ్ఛందంగానే బంగారు కుటుంబాల దత్తత

**జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ**

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, సెప్టెంబర్ 19:**

స్వచ్ఛందంగానే బంగారు కుటుంబాల దత్తత ఉంటుందని, మార్గదర్శి నిర్ణయమే ముఖ్యమని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పి4 బంగారు కుటుంబాల దత్తతపై జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్డు సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాల దత్తతకు మార్గదర్శకులు ముందుకు రావాలని కోరారు. ఇందులో ఎటువంటి ఒత్తిడి లేదని వారు స్వచ్ఛందంగా, ఇష్టపూర్వకంగానే రావచ్చని పేర్కొన్నారు. అలాంటి వారినే మార్గదర్శిగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మార్గదర్శులకు అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సూచించారు. మార్గదర్శిల ఎంపికకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసిందని, దానిని తూ.చ తప్పకుండా పాటించాలన్నారు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు ఇలా అన్ని వర్గాల్లోని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవచ్చని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శులకు ముందుగానే అవగాహన కల్పించాలని అన్నారు. మార్గదర్శుల వల్ల బంగారు కుటుంబాల్లో చిన్న మార్పు వచ్చినా వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని జేసీ తెలిపారు. ఉద్యోగ బాధ్యతలతో పాటూ సామాజిక స్పృహ కూడా ఉండాలని హితావు పలికారు. బంగారు కుటుంబాలకు – మార్గదర్శుల మధ్య ఇబ్బందులు కలిగితే పరస్పరం మాట్లాడుకుని పరిష్కరించుకునే లా కృషి చేయాలని సూచించారు.బంగారు కుటుంబాలకు సహాయ సహకారాలను అందించి మార్గదర్శి ఆదుకోవచ్చని, ఈ విషయంపై మార్గదర్శికి అవగాహన కల్పించి వారి పేర్లను పీ4 నందు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఒకరు ఒక కుటుంబాన్నే కాకుండా ఎన్ని కుటుంబాలనైనా లేదా వారి స్తోమతను బట్టి గ్రామాలను కూడా దత్తత తీసుకోవచ్చని తెలిపారు. దత్తత తీసుకోబోయే మార్గదర్శిలకు కొన్ని సందేహాలు ఉంటాయని, వాటిని నివృత్తి చేసి, ఇష్టపూర్వకంగా ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి కలిగిన అనుమానాలను జేసీ నివృత్తి చేశారు. ఈ శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా ప్రణాళికాధికారి పి. మురళీ, పి4 నోడల్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరకు నియోజక వర్గం స్పెషల్ ఆఫీసర్ లోకేశ్వరరావు, స్టేట్ లెవెల్ %ా%4 అబ్జర్వర్, స్టేట్ %ా%4 టెక్నికల్ పర్సన్, DVAP, CVAP Teams తో పాటు యంగ్ ప్రొఫెషనల్స్, జిల్లాలోని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి

**రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి**

**వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి**

**విద్యార్థి సంఘాల నాయకుల విద్యాసంస్థల్లోకి ప్రవేశించకుండా తీసుకువచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలి**




**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలో వైస్సార్ సర్కిల్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు విష్ణు, అబ్దుల్ ఖాదర్,మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్ లో కంప్లీట్ అయితే సెప్టెంబర్ లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. డిగ్రీలో విద్యార్థులు లేకపోతే ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎవరు వెళ్తారు అని మండిపడ్డారు.. సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులుగా దేశ రాష్ట్ర రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు విద్యాలయాలు ఉపయోగపడుతున్న సందర్భంలో విద్యార్థుల రాజకీయ వైపు వెళ్లకూడదని దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థలో ప్రవేశ కుండా తీసుకువచ్చిన ఉత్తర్వులు దేనికి సంకేతం అని మండిపడ్డారు మీరు విద్యార్థులుగా ఉన్నప్పుడు విద్యార్థులు

ఉద్యమంలో పాల్గొనలేదా విద్యార్థులను కలపలేదా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులతో మాట్లాడలేదా విద్యార్థి సంఘాలను కలపలేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా

ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని,, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏ జిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారని వాటి పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి,సమీర్,రవి,సురేష్, భాస్కర్, ఉదయ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు

# అర్బన్ హెల్త్ సెంటర్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

**కాలం చెల్లిన కరెంటు వైరింగ్, స్థానంలో నూతన కరెంటు వైరింగ్ చేపించాలి: సిపిఐ**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలోని సంజీవ్ నగర్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ లో నిన్నటి రోజునా అగ్ని




ప్రమాదానికి గురికాడంతో ఐదు లక్షల విలువైన మెడిసిన్ కాలి బూడిద అయిందని, తక్షణమే ఈ అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం రోజున సిపిఐ, ఏఐటియుసి బృందం అర్బన్ హాస్పిటల్ ను సందర్శించిన,జరిగిన ప్రమాదంపై డాక్టర్ తో మాట్లాడం జరిగిందని ఏఐటీయూసీ. సిపిఐ. నాయకులు తాలూకా అధ్యక్షుడు వీరేష్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవ్ నగర్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనమని , ఆ భవనం ఇప్పటికే పైకప్పు స్థితిలా వ్యవస్థకు చేరి పెచ్చులు ఊడడం జరుగుతుందని, పైగా ఆ భవనానికి ఎలక్ట్రానిక్ వైర్లు మొత్తం కూడా పాడైపోయాయని దీనివల్ల విద్యుత్ షాక్ సర్కుట్ మంటలు చెలరేగి ఆస్పత్రిలోని పరికరాలు మందులు ఇతర వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి వారు తెలిపారు. పరిముఖ్యంగా మధ్యాహ్నం సమయం కావడంతో రోగులు లేకపోవడం వైద్యులు సిబ్బంది భోజనానికి వెళ్లడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, అయితే ఆసుపత్రి గదిలోని స్టోర్ రూమ్ లో ఉన్న బ్యాండేజ్ దూది, మందులు, ఇతర సామాగ్రి మంటలకు వేగంగా అంటుకోవడంతో ఆసుపత్రిలో ఉన్న పరికరాలు, ఇతర వస్తువులు కాలి బూడిద అయ్యాయని వైద్యాధికారిని శారద జరిగిన సంఘటన నష్టం గురించి సిపిఐ నాయకులకు తెలియజేసింది. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే కాలం చెల్లిన విద్యుత్తు వైర్లను తొలగించి వాటి స్థానంలో నూతన టెక్నాలజీతో కూడుకున్న వైరింగ్ చేయించాలని అదేవిధంగా శిథిలా వ్యవస్థకు చేరిన పైకప్పు తొలగించి మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ,సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, మల్లికార్జున గౌడ్, సుంకన్న, నరసింహులు,రవి, నాగరాజు, విష్ణు, దస్తగిరి, ఆజ్ బాబా,తదితరులు పాల్గొన్నారు

# సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యా రంగం నిర్వీర్యం.



**ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన "కూటమి". యుటిఎఫ్ రణభేరి జాతాకు పూలతో స్వాగతం.రణభేరి జాతాలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ విమర్శ.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ చేపట్టిన రణభేరి రాష్ట్ర వ్యాప్త ప్రచార జాతా శుక్రవారం ఉదయం బద్వేల్ కు చేరుకుంది. జాతాకు యుటిఎఫ్ నాయకులతో పాటు డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా తదితర ప్రజాసంఘాల నాయకులు సాదర స్వాగతం పలుకుతూ జాతా పై పూల వర్షం కురిపించారు. అనంతరం బద్వేలు పట్టణ శివారులో ఉన్న భాకరాపేట వద్ద నుండి పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ బద్వేలు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకుని, అక్కడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే తమ ధ్యేయమని, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్యను అందజేస్తామని ప్రగాల్బాలు పలికి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నదని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, సాల్ట్ పథకం ఒప్పందం మేరకు సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. పాఠశాలల విలీనం పేరుతో వేలాది పాఠశాలను మూసివేసిన ప్రభుత్వం, వేలాది పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చివేసిందని ఆరోపించారు. ప్రతి ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఉన్న బడులను మూసివేస్తుంటే ఉపాధ్యాయుల నియమకాలు ఎలా చేపడతారని వారు ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని హామీలు గుప్పించిన కూటమి ప్రభుత్వం కనీసం ఉద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి రెండేళ్లు అవుతున్నా పిఆర్సీ అమలుకు కనీస చర్యలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నియమించిన 12వ పిఆర్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసి ఏడాది దాటినా నూతన చైర్మన్ ను నియమించకపోవడం దుర్మార్గమన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, జయచంద్రా రెడ్డి లు మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన ఆరు నెలల్లోగా ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలన్నింటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే చెల్లించిందని, చెల్లించాల్సిన మరో 30 వేల కోట్ల రూపాయల చెల్లింపులపై స్పష్టమైన వైఖరి లేదన్నారు. గత ప్రభుత్వంలో చెల్లింపులకు నోచుకోని డి.ఎ లపై ప్రతిపక్ష హోదాలో మొసలి కన్నీరు కార్చిన కూటమి పెద్దలు నేడు నాలుగు డి.ఎ లు చెల్లించకపోవడం వెనుక ఆంతర్యం ఏంటన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక వైఖరి, అధికారంలో ఉన్నప్పుడు మరోవైఖరి ఏంటని వారు ప్రశ్నించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న కూటమి పెద్దల మాటలు నీటి మూటలయ్యాయని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ గా అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఉద్యోగులకు ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించే ఉద్యోగులను విస్మరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆగ్రహిస్తే ఏమి జరుగుతుందో ప్రభుత్వానికి బాగా తెలుసని వారు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల

ఆర్థిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, విద్యా రంగం పట్ల ప్రభుత్వ వైఖరిని విడనాడాలని, ప్రపంచ బ్యాంకు, సాల్ట్ పథకం ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 25 వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, టి.శివ ప్రసాద్, ఎస్.ఎజాస్ అహమ్మద్, డి.రవీంద్రుడు, మురళీ కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, వీరదాసరి క్రిస్టఫర్, పి.వి.చంద్రశేఖర్, పాలా శ్రీనివాసుల రెడ్డి, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండల అధ్యక్షులు పి.తిరుపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్ పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ పనులను తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలి

**పత్తికొండ డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్ర రెడ్డి.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల అన్ని గ్రామాలలో పారిశుద్ధ పనులను తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలని పత్తికొండ డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రారెడ్డి తెలియజేశారు. శుక్రవారం రోజునపత్తికొండ డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రారెడ్డి తుగ్గలి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా జరపాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు తప్పనిసరిగా నిర్వహించాలని కార్యదర్శులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామ కంఠలలో ఉన్న ఇళ్లను కొలిచి "గ్రౌండ్ ట్రూ తింగ్" కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ఇంటి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు వీలైనంత వేగంగా ఇంటి యజమానులకు అందిచ్చేటందుకు పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రజా సేవలకు సంబంధించిన విషయాలపై ఐవీఆర్ఎస్ కాల్స్ నిర్వహిస్తోందని,వాటిలో తక్కువ ఫలితాలు వచ్చిన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలని,బకాయిలు ఏవైనా ఉంటే వాటిని వెంటనే వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ లోని దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన

**టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి బద్వేల్ ఆర్డీవోచంద్రమోహన్ అధికారులు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న బద్వేలు లోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలోని ఏర్పాట్లను బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆర్డీవో చంద్రమోహన్ , డీఎస్పీ రాజేంద్రప్రసాద్ అర్బన్ సీఐ లింగప్ప , మునిసిపల్ కమిషనర్ వాకమళ్ళ వెంకట నరసింహారెడ్డి , ఇతర అధికారులు నాయకులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించిన రితేష్ రెడ్డికి అధికారులకు దేవస్థానం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి దేవస్థానం గౌరవాధ్యక్షులు రామచంద్ర వరప్రసాద్ , కమిటీ సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు కోశాధికారి భూపాలం నాగరాజరావు కమిటీ సభ్యులు యువజన కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆహ్వానం

**ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఈవో శ్రీ శీనా నాయక్**



విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 22 నుంచి జరిగే శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆలయ ఈవో శ్రీ వి.కె. శీనానాయక్ ఆహ్వానించారు. శుక్రవారం శాసన సభ విరామ సమయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిసి ఆహ్వాన పత్రికతోపాటు అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# జగన్‌కు ప్రతిపక్ష హెూదా కాదు ప్రతిపక్ష నేతకి ఇచ్చే సమయం మైక్ ఇవ్వండి.

## మైక్ ఇస్తే జగన్ అసెంబ్లీకి రావడానికి రెడీ.

## పవన్ ఓ. జి సినిమా టికెట్ వెయ్యి, పులివెందుల మెడికల్ కాలేజీ ఎకరం స్థలం వంద రూపాయలా !

## జగన్ పై విషం చిమ్మడం ఏమిటి సమాధానం చెప్పండి:రెడ్యం సవాల్.

కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఉంటే, కేవలం 11 సీట్లున్న వైయస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేని నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతకు ఇచ్చే సమయం మైక్ జగన్ కు ఇవ్వకుండా తాము ప్రతిపక్ష నేత హెూదా అడుగుతున్నట్లు... జగన్ పులివెందుల ఎమ్మెల్యే అంటూ విమర్శించడం ఏమిటని.. కూటమి ప్రభుత్వానికి జగన్ కు మైక్ ఇచ్చే దమ్ముందా అంటూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సవాల్ విసిరారు.. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్షం, 40 శాతం ఓట్లు సాధించిన వైఎస్ఆర్సిపి లేకుండా అసెంబ్లీ నడపడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. మీకు జగన్ ఎదుర్కొనే దమ్ము లేక ప్రతిపక్ష నేతకు ఇవ్వాల్సిన సమయం మైక్ ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలు అసెంబ్లీ దృష్టికి తెచ్చేందుకు 5,10 నిమిషాలు చాలదనే, ప్రతిపక్షతకు ఇచ్చే సమయం జగన్ కోరుతున్నారు తప్ప ఆయనకు ప్రతిపక్ష నేత హెూదా పై మోజు లేదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. పులివెందుల ఎమ్మెల్యే కు 11 సీట్లు వచ్చినా వైఎస్ఆర్సీపీ కి ఎందుకు భయపడుతున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గతం లో ప్రతి పక్ష నేతగా ఉన్న జగన్ కు 67సీట్లు ఉంటే జగన్ ఎదుర్కొనే దమ్ము లేక చంద్రబాబు నాయుడు సర్కార్ వారిలో కొందరిని టి. డి. పి లోకి తీసుకొని మంత్రి పదవులు ఇచ్చిన విషయాలను గుర్తుకు తెస్తూ అలాంటి మీరు చింతామణి శ్రీరంగనీతులు చెప్పడం , చిలుక పలుకులు పలకడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఓ.జి సినిమా టికెట్ ధర 1000 రూపాయలైతే... పులివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో ఎకరాను కేవలం 100 రూపాయలకు కూటమి నేతలు తమ అనుమాయులకు కట్టేందుకు నిర్ణయించడం ఏమిటని ఆయన నిలదీశారు. వంద కోట్లు విలువ చేసే పులివెందుల మెడికల్ కాలేజీ 50 ఎకరాల స్థలాన్ని కారు చవుకగా 5000 లకు కట్టబెట్టడాన్ని ప్రజలు అసహ్యాహించు కుంటున్నందున జి. ఓ 590 నీ ఉపసంహరించి పులివెందుల మెడికల్ కాలేజీ తో పాటు అన్ని కాలేజీలను ప్రభుత్వపరం గా నిర్వహించాలని రెడ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బి. సి నేత మున్నెల్లి వెంకటసుబ్బయ్య (చిన్న) పాల్గొన్నారు.

# డివైడర్ నీ ఢీ కొన్న ఆయిల్ ట్యాంకర్056'9 బద్వేల్ వాసి మృతి

బద్వేలు ఉదయం ప్రతినిధి



నెల్లూరు జిల్లా వింజమూరు మండలం ఊటుకూరు సమీపంలోని జాతీయ రహదారిపై బ్రిడ్జిని ఢీ కొట్టిన మినీ డీజిల్ ట్యాంకర్....ఈ ప్రమాదంలో డ్రైవర్ వాహనంలో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు...దుత్తలూరు నుంచి వింజమూరు వైపు జాతీయ రహదారు పనుల నిమిత్తం డీజిల్ తీసుకువస్తుండగా జరిగిన ప్రమాదం....మృతుడు బద్వేల్ మార్తామనగర్ కు చెందిన నవీన్ గా గుర్తింపు...ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు...ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలియల్సి ఉంది...

# వెంకటయ్య నగర్ స్వాధీనం ఇద్దరు అరెస్టు మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ మున్సిపాలిటీ వెంకటయ్య నగర్ లో ఈనెల 10వ తేదీ న ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ తెగబడి బంగారు ఆభరణాలతో పరారైన కేసును చేదించిన బద్వేల్ సిఐ లిగప్ప...బద్వేల్ అర్బన్ సిఐ గా బాధ్యతలు తీసుకున్న నాలుగు రోజులకే చోరీ జరగడంతో చోరీ కేసును సవాల్ తీసుకున్న సిఐ...ఘటనా స్థలంలో సేకరించిన ఫింగర్ ప్రింట్స్ సీసీ ఫుటేజ్ ల ఆధారంగా నిందితుల గుర్తింపు...నిందితులు కడప ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్స్ దిలీప్ కుమార్, నాయబ్ రసూల్ గా గుర్తింపు వీరిపై గతంలో కూడా పలు కేసులు ఉన్నట్లు తెలిపిన పోలీసులు...వీరి వద్ద నుండి చోరీకి గురైన 118.04 గ్రాముల బంగారం తో పాటు 4 గ్రాముల వెండి నాణేలు స్వాదీనం...నేరానికి ఉపయోగించిన ఆటోను సీజ్ చేసి నిందితులను రిమాండ్కు తరలించిన న పోలీసులు...కేసు పై పూర్తి వివరాలు వెల్లడించిన మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ...

# ప్రైవేటు ఉపాధ్యాయులకు పని ఒత్తిడి తగ్గించాలి : పి.టి.ఎల్.యు

బేతంచర్ల, ఉదయం న్యూస్:



ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలని బేతంచర్ల మండల ప్రైవేటు టీచర్స్ మరియు లెక్చరర్స్ యూనియన్ నాయకుడు దస్తగిరి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వ కొలువులు లేక ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అరకొర జీతాలతో తమ బతుకులను సాగిస్తున్నారని వీరిపై పని భారం మోపి వారిని మానసిక వేదనకు గురి చేస్తున్నారని అన్నారు. అంతేకాక అధిక సమయం సాయంత్రం 5:30 నుండి 6 గంటల వరకు పని చేయిస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పి.ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం పాఠశాల యాజమాన్యం కల్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ వృత్తికి న్యాయం చేస్తూ పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల కంటే అధిక ఫలితాలను సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని, విద్యాహక్కు చట్టం ప్రైవేటు పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వర్తింపచేయాలన్నారు. ప్రతిభ కలిగిన ప్రైవేటు ఉపాధ్యాయులను ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వైభవంగా పోలేరమ్మ రథోత్సవం



బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి

జగద్గురు శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంనందు గల శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్ర వయో యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారికి అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. తదుపరి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కుటుంబ సభ్యులు స్థానిక ప్రజలు మఠం సిబ్బంది పాల్గొనడం జరిగింది




నంద్యాల జిల్లా కొత్తపల్లి మండల వ్యాప్తంగా ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు అనంతరం ఎమ్మార్వో ఎంపీడీవో గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు,ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(AISA) రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసు గారి నాగార్జున జిల్లా నాయకులు చేరుకుచెర్ల గాబ్రియేలు, సామన్న, శీలన్న, సుధాకర్ ,మేకల శేఖర్, సోమప్ప,, అబ్దుల్లా ,మహబూబ్ బాషా, బజార్ నాముడు,మహిళ సంఘం నాయకురాలు లక్ష్మీదేవి, ముర్జుజాభి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే ఆనందదాయకం

బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలం అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో శుక్రవారం కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ పథకాలతో మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ లిస్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అంటే ఆరోగ్యవంతమైన మహిళ ఆరోగ్యకరమైన, సం తోషకరమైన కుటుంబం అని, మహిళ ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం మొత్తం బలంగా, సంతోషంగా ఉంటుంది మహిళల ఆరోగ్యం మరియు మాసిక శుభ్రత గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, అవగాహన ఆరోగ్యవంతమైన మహిళే %-% ఆనందకరమైన కుటుంబానికి పునాది అన్నారు.

# మహిళల ఆరోగ్యమే ఆనందదాయకం

బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలం అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో శుక్రవారం కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ పథకాలతో మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ లిస్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అంటే ఆరోగ్యవంతమైన
మహిళ ఆరోగ్యకరమైన, సంతోషకరమైన కుటుంబం అని, మహిళ ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం మొత్తం బలంగా, సంతోషంగా ఉంటుంది మహిళల ఆరోగ్యం మరియు మాసిక శుభ్రత గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, అవగాహన ఆరోగ్యవంతమైన మహిళే ఆనందకరమైన కుటుంబానికి పునాది అన్నారు

# నిత్యం అంతరాయం లేని నీటి సరఫరా :- సర్పంచ్ డి హుసేన్ బి గుర్రప్ప.

ఉదయం న్యూస్ శిరివెళ్ల



శిరివెళ్ల తనను సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ పంచాయతీ ప్రజలకు నిత్యం అంతరాయం లేని నీటి సరఫరా అందించెందుకు కృషి చేస్తున్నానని సర్పంచ్ డి హుసేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. కోటపాడు గ్రామంలోని గిరిపురం బిసి కాలనీలో మరమ్మత్తులకు గురైన చేతి పంపు బోరింగ్ ను ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ సిబ్బంది సహకారంతో శుక్రవారం మరమ్మత్తులు పూర్తిచేసి నీటిని ప్రజలు వినియోగించుకొనేలా తగిన చర్యలు చేపట్టామన్నారు. తనను నమ్మి నాకు సర్పంచ్ అధికారాన్ని అందించిన గ్రామ ప్రజల కోసం తన హయాంలో అలుపెరగని కృషి చేస్తూనే ఉన్నానని ఎక్కడేగాని అధికార గర్వం ప్రదర్శించకుండా ప్రజల కోసం ప్రజల అవసరాలు తీర్చడం కోసం గ్రామ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రథమ పౌరునిగా అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతా భావంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకులు గానీ స్మాల్ స్టోరేజ్ ట్యాంకులు గానీ చేతి పంపులు గాని నీటి సరఫరా సార్ పైప్ లైన్, విద్యుత్ మోటార్ లో ఎక్కడ మరమ్మత్తులు ఎదురైనా తక్షణమే స్పందించి సొంత నిధులు సైతం వెచ్చించి సకాలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలిపారు. గ్రామ పెద్దలు వంకదార పెద్ద సుబ్బు సత్యనారాయణ గ్రామ కార్యదర్శి మనోహర్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కార్యాలయం ముందు ధర్నా

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

నంద్యాల జిల్లా కొత్తపల్లి మండల వ్యాప్తంగా ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు అనంతరం ఎమ్మార్వో ఎంపీడీవో గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు,ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(%ూ×ూా%) రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసు గారి నాగార్జున జిల్లా నాయకులు చేరుకుచెర్ల గాబ్రియేలు, సామన్న, శీలన్న, సుధాకర్ ,మేకల శేఖర్, సోమప్ప,, అబ్దుల్లా ,మహబూబ్ బాషా, బజార్ నాముడు,మహిళ సంఘం నాయకురాలు లక్ష్మీదేవి, ముర్జుజాభి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హైస్కూల్ లకు కంప్యూటర్లు బహుకరణ

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 19 :



గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విద్యారంగ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన కార్యక్రమం చేపట్టబడింది అని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ సభ్యురాలు కొంకా. రాధ అన్నారు. ఈ సందర్భంగా కొంకా రాధ మాట్లాడుతూ, తమ మిత్రులు ఏలూరి పూర్ణచంద్రరావు సహకారంతో పిడుగురాళ్ల జడ్పీ హైస్కూల్, బ్రహ్మణపల్లి జడ్పీ హైస్కూల్ లో మరియు కోట నెమలిపురి జడ్పీ హైస్కూల్‌లో ఉచితంగా కంప్యూటర్లను అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కంప్యూటర్ విద్య అత్యంత అవసరమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాధనలో ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆమె అన్నారు. కంప్యూటర్ల విద్య విద్యార్థులకు ఇది కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలతో తాము గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఆధునిక సాంకేతికతలో వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ప్రభుత్వం, సమాజం కలిసి కృషి చేయాలని అన్నారు. తాము ఎల్లప్పుడూ విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల రూరల్ తెలుగు మహిళా అధ్యక్షురాలు అనురాధ, ధన్వీన్ ఇంఫ్రా అండ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్నర్ జొన్నలగడ్డ మణికంఠ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పలపాటి మణికంఠ, బ్రాహ్మణపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు జానీ, పార్టీ నాయకులు మామిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వ ద్వారా ప్రతి ఇంటికి ధ్రువీకరణ పత్రం అందజేత

తుగ్గలి:ఉదయం న్యూస్:



స్వామిత్వ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి ధ్రువీకరణ పత్రం అందచేయడం జరుగుతుందని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ ప్రజలకు తెలియజేశారు. శుక్రవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి,దేశాయి తాండ గ్రామాలలో జరుగుతున్న "స్వామిత్వ" కార్యక్రమంలో ఇంటి కొలతలు సర్వే విధానాన్ని ఎంపీడీవో విశ్వమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో గ్రామ కంఠంలో ఉన్న ఇళ్లను కొలిచి గ్రామసభ ఆమోదం తర్వాత ప్రతి ఒక్క ఇంటి యజమానికి ఆ ఇంటికి సంబంధించిన యాజమాన్య ధ్రువీకరణ పత్రము ప్రభుత్వం ద్వారా అందజేయబడుతుందని తెలిపారు. ఈ ధ్రువపత్రం ద్వారా ప్రజలు బ్యాంకు నందు లోను సులభంగా పొందుటకు వీలవుతుందని ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి,పంచాయతీ కార్యదర్శులు కార్తీక్, రామాంజనేయులు,పద్మావతి, సచివాలయ సిబ్బంది హరినాయక్, మహిళా పోలీసులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ సంచులు వద్దు. చేతి సంచులే ముద్దు : నగర పంచాయతీ కమిషనర్

బేతంచర్ల, ఉదయం న్యూస్:



ప్లాస్టిక్ సంచులు వద్దు చేతి సంచులే ముద్దు అని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం నాడు బేతంచెర్ల పట్టణంలోని పలు దుకాణాలను సందర్శించి ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకొని దుకాణదారులకు బయో ప్లాస్టిక్ సంచులు జూటు బ్యాగులను వాడాలని సూచనలు ఇచ్చారు. ప్లాస్టిక్ చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. అదేవిధంగా స్వచ్ఛత మీ సేవ కార్యక్రమంలో భాగంగా బేతంచర్ల పట్టణంలోని ప్రధాన రహదారులను శుభ్రపరుస్తూ అదేవిధంగా కులుమల పల్లె రహదారిలో చెత్తాచెదారంతో ఉన్న వాటిని శుభ్రపరిచారు అదే విధంగా దోమల మందును పిచ్చుకారి చేయించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్,, సెప్టెంబర్ 19 :



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లోని తిరుమల ఆక్సి ఫర్డ్ స్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు "ఫెవిక్రైల్ హాబీ ఐడియాస్" వారి ఆధ్వర్యంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు ఫర్హా స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో "వాటర్ కలర్" మరియు"డ్రాయింగ్" కాంపిటీషన్స్ నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు ఆధ్వర్యంలో స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ చేతుల మీదగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయటం జరిగింది. అందులో భాగంగా మొదటి బహుమతి సర్టిఫికెట్స్ ఇద్దరకి, రెండో బహుమతి ఇద్దరికీ, మూడో బహుమతి మరో ముగ్గురికి రావడం జరిగిందని ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు ఫర్హా తెలిపారు.

## పేద ప్రజలకు అందే వైద్యం,పేద విద్యార్థులకు అందే విద్యను ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోం



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**

ఎమ్మిగనూరు పట్టణంలో 2025 సెప్టెంబర్ 19న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చలో మెడికల్ కాలేజ్" ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని అడ్డుకోడానికి నిరసన కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యురాలు,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు,రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి విజయ మనోహరి,మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీదేవి,ఆలూరు రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బుసినే చంద్రశేఖర్,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఆలూరు బుసినే చంద్రశేఖర్వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠగారు, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ గారు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో చలో మెడికల్ కాలేజ్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిదే అని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా వైద్య విద్య, వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల వరకూ చేరేలా ఆయన నిర్ణయాత్మకంగా ముందడుగు వేశారని వివరించారు.

ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకున్నాయని,మిగిలినవి కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని చెప్పారు.ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే, ఐదు నియోజకవర్గాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుంది. ఈ కాలేజీలు పేదల పిల్లలకు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతోనే ఏర్పాటయ్యాయి ఇలాంటి పేదల కోసం నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రస్తుతకూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి "పశువుల దొడ్డి"లా మార్చిందని విమర్శించారు.ప్రజలకు లాభం చేకూర్చాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి కార్పొరేట్ లాభాలకు తాకట్టు పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రైవేటీకరణ జీవో పేదలకు విద్య, వైద్యం దూరం చేసే కుట్రేనని అన్నారు. వెంటనే ఆ జీవోను రద్దు చేసి, ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించాలని డిమాండ్ చేశారు."ప్రజల భవిష్యత్తును దోపిడీకి గురిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలతో కలిసి ప్రతిఘటిస్తాం. రేపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే, ఈ ప్రైవేటీకరణను రద్దు చేసి పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించేలా మేము ముందడుగు వేస్తాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## జి ప్లస్ గృహాల్లో కరెంటు త్రాగనీరు సౌకర్యం కల్పించాలని సిపిఎం



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**

ఎమ్మిగనూరు పట్టణంలో జి ప్లస్ లో త్రాగనీటి కరెంటు ముళ్ళ కంపులు సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. సిపిఎం పట్టణ నాయకులు అబ్దుల్లా మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ జి ప్లస్ త్రీ గృహాలు నిర్మించారు. ఇప్పటికి వరకు సమస్యలు పరిష్కరించలేదు 12 సంవత్సరాల కావస్తున్న ప్రజలకు అందుబాటులో తీసుకురాకుండా ఎవరికి పనికి రాకుండా అట్లనే వదిలేశారు. ఉన్న కొంతమందికి ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించి ఏ-33, ఏ-34 బ్లాక్ లో గృహాలలోఉన్న ప్రజలకు కరెంటు త్రాగునీరు సమస్య పరిష్కరించాలి ముళ్ళు కంపులు తొలగించాలి కాలవలు ఏర్పాటు చేయాలి రాత్రిపూట వేళలో విషపూరితమైన పాములు తిరుగుతూన్నాయి ప్రజలు ప్రాణ భయంతో ఉన్నారు కావున ఏ-33, ఏ-34 బ్లాక్ లో ఉన్న ప్రజలు తిరపలమ్మ, ఈశ్వరి విజయలక్ష్మి, విజయ్, రోజు, రాజశేఖర్, సోమన్న, చంద్ర, చిట్టమ్మ, కుమారు, మాట్లాడుతూ అధికారులు నాయకులు వస్తున్నారు చూసి మాట్లాడి పోతున్నారు కానీ ఏ సమస్య కూడా పరిష్కరించలేకపోతున్నారు ఇప్పుడైనా మీ దారుణమైన సమస్య పరిష్కరించాలని కోరుకుంటున్నాం అన్నారు. సిపిఎం పట్టణ నాయకులు రమేష్ రాజు సురేష్ రవి వీరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఉచితంగా ప్రభాత్ పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ



**మద్దికేర:ఉదయం న్యూస్:**

మద్దికేర మండల పరిధిలోని గల బురుజుల రైతు సేవ కేంద్రం యందు రైతులకు ఉచితంగా ప్రభాత్ అనే రకం పొద్దుతిరుగుడు విత్తనాలను అధికారులు అందజేశారు. శుక్రవారం రోజున బురుజుల రైతు సేవ కేంద్రంలో అఖిల భారత ప్రొద్దుతిరుగుడు సమన్వయ ప్రాజెక్ట్ కింద రైతులకు కెవికె కో ఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల శాస్త్రవేత్తలు వెంకట రమణమ్మ,రమాదేవి,నజీరుద్దీన్ లు పాల్గొని రైతులకు ఉచితంగా ప్రొద్దుతిరుగుడు ప్రభాత్ ( ఎన్డిఎస్హెచ్-1012) అనే రకాన్ని రైతులకు వారు అందజేశారు.అదేవిధంగా పొద్దుతిరుగుడు సాగులో రైతులు పాటించవలసిన పలు సూచనలను మరియు సలహాలపై వారు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవి,ఎంపీఈఓ ఉషారాణి,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ సమానత్వమే మా లక్ష్యం: రాష్ట్ర మాల మహానాడు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణము నందు మాల మహానాడు నూతన కమిటీ ఎన్నికలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేలు, రాష్ట్ర అధ్యక్షులు తలపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాలల ఐక్యత బలోపేతం కోసం కృషి చేస్తున్నామని, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఐక్యంగా కలిసి పోరాడాల్సిన అవసరాన్ని వివరించారు.

నూతన కమిటీ ఎన్నికలో రామోజీ ఇమ్మానియేల్ వర్గం నూతన కమిటీగా బక్కవాళ్ల చంద్రశేఖర్ నంద్యాల జిల్లా ఇన్చార్జి, ఎర్రమల చక్రవర్తి నంద్యాల జిల్లా జనరల్ సెక్రటరీ, బద్రి ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు, బద్రి వెంకటేశ్ నంద్యాల డివిజన్ అధ్యక్షులు, బద్రి వెంకటనారాయణ ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు, ఇట్టే రామస్వామి రుద్రవరం మండల అధ్యక్షులు, కేత బ్రహ్మయ్య రుద్రవరం మండల ఉపాధ్యక్షులు, ఇతర బాధ్యతలు చేపట్టారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నంపాటి వెంకటరమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెళ్లికట్ల సాగర్, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉల్లి కిరణ్, కడప జిల్లా అధ్యక్షులు పుల్లయ్య నాయకులు, కుమార్, నరేంద్ర, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ, "మాల మహానాడు నాయకులు చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం వారు చేస్తున్న పోరాటం ప్రశంసనీయం. ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున మేము వారికి పూర్తి మద్దతు ఇస్తున్నాము. సమాజ ప్రయోజనం కోసం ఎవరైనా మంచి పనులు చేస్తే మేము వారికి అండగా ఉంటాము. అంతేకాక, భవిష్యత్తులో ఏ ఇతర కమిటీకి లేదా సంఘానికి సహాయం అవసరం అయితే వారికి కూడా మద్దతు ఇస్తాము" అని దృఢంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో షాషావలి, నూర్ భాషా, బైక్ మెకానిక్ బైజాన్, రజక సంగం నంద్యాల జిల్లా నాయకులు అమడల రమణ, చాగల్లమర్రి మండలం నాయకులు సీనూ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ-క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

**పత్రికా ప్రకటనతిరుమల, 2025 సెప్టెంబర్ 19**



భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిటీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తిరుమల పవిత్రత కాపాడటమే కాకుండా సాధారణ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం ముఖ్య లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ, క్షేత్రస్థాయి ప్రణాళికలు రూపొందించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో శ్రీ అనిల్కుమార్ సింఘాల్ తెలిపారు.తిరుమల అన్నమయ్య భవన్ లో ఆయన టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, టీటీడీ వివిధ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వివరించారు.

సమావేశంలోని ముఖ్యాంశాలు:

2025 సాలకట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి. జిల్లా పాలన, పోలీసులతో కలిసి సూక్ష్మ-క్షేత్రస్థాయి ప్రణాళికలు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పాల్గొనగలిగేలా సమన్వయంతో ఏర్పాట్లు. ఇప్పటికే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఆభరణాల శుభ్రత, వాహనాల ట్రయల్ రన్ పూర్తి. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు గరుడసేవ.ధ్వజారోహణం రోజు (సెప్టెంబర్ 24) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పణ. సెప్టెంబర్ 25న పిఏసి-5ను ప్రారంభం. సివిల్ ఇంజినీరింగ్ పనులకు రూ.9.50 కోట్లు, విద్యుద్దీపాలంకరణకు రూ.5.50 కోట్లు కేటాయింపు. దాతల విరాళాల ద్వారా రూ.3.50 కోట్లతో పుష్పాలంకరణ. పుష్పాలంకరణకు 60 టన్నుల పుష్పాలు వినియోగం. బ్రహ్మోత్సవ రోజుల్లో సిఫార్సు లేఖల ద్వారా గదుల కేటాయింపులు రద్దు. ఈ సమయంలో 3500 గదులు ఆఫ్లైన్లో సాధారణ భక్తులకు మాత్రమే కేటాయింపు. భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు.

1.16 లక్షల ప్రత్యేక దర్శన టికెట్లు, రోజూ 25 వేల %యూణ% టోకెన్లు (గరుడసేవ మినహా) విడుదల. అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు. వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ ప్రముఖులకే పరిమితం. రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్.20 హెల్ప్ డెస్కులు ఏర్పాటు. ప్రతి గ్యాలరీలో భక్తుల అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీవారి సేవకులు ప్రత్యేకంగా నియామకం. గరుడసేవ రోజున భక్తులకు 14 రకాల వంటకాలు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ. తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4000 వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు. తిరుపతిలో అలిపిరి లింక్ బస్స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, %ూ్రా% టూరిజం ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయింపు. పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులు. సాధారణ రోజుల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా 1900 ట్రిప్పులు, గరుడసేవ రోజున 3200 ట్రిప్పులు తిరిగేందుకు ఏర్పాట్లు. 2000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు. 3500 మంది శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు సేవలు. 3000 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్తో అనుసంధానం.పారిశుద్ధ్యం కోసం 2300 సిబ్బందితో పాటు, 960 మంది అదనపు సిబ్బంది నియామకం. కల్యాణకట్టలో భక్తుల తలనీలాల సమర్పణకు అందుబాటులో 1150 మంది క్షురకులు. గతంలో ఎన్నడూ లేని విధంగా 28 రాష్ట్రాల నుండి వచ్చిన 298 బృందాల ప్రదర్శనలు. గరుడసేవ రోజున 20 రాష్ట్రాల నుండి వచ్చిన 37 బృందాలు సంప్రదాయ, ఆధ్యాత్మిక కళారూపాల ప్రదర్శన.భక్తులకు వైద్య సేవలు అందించేందుకు 60 డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు ఏర్పాటుఈ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు, సిఈ శ్రీ సత్య నారాయణ, తిరుమల ఏఎస్పీ శ్రీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

# అప్పుల ఊబినుంచి బయటపడేదెలా ?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను

ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి.

# చుండ్రు తగ్గడమే కాదు.. జుట్టు పెరుగుతుంది..



చుండ్రుతో చాలా మంది బాధపడతారు. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇరిటేట్‌గా ఉంటుంది. అలాంటి వారు ఎలాంటి చిట్కాలు పాటిస్తే సమస్య నుంచి బయటపడతారో ఇప్పుడు చూద్దాం.

చాలా మంది ఎదుర్కొనే సమస్యల్లో చుండ్రు ఒకటి. చుండ్రు కుదుళ్ళు, స్కాల్ప్‌ని పట్టుకోవడం వల్ల చాలా ఇరిటేట్‌గా ఉంటుంది. దీనిని దూరం చేసేందుకు ఎన్నో షాంపూలు, టిప్స్ వంటివి ట్రై చేసినా పెద్దగా రిజల్ట్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేయాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోండి.

చుండ్రు ఎందుకొస్తుంది.. స్కాల్ప్ మీద డెడ్ స్కిన్ సెల్స్ పేరుకుపోవడం వల్ల చుండ్రు కనిపిస్తుంది. స్కాల్ప్‌పై డెడ్ స్కిన్ సెల్స్ ఏర్పడటం వల్ల తరుచుగా దురద, ఇబ్బందిగా ఉంటుంది. తల దువ్వినప్పుడు చుండ్రు రాలుతుంటుంది. స్కాల్ప్ ఎక్కువగా జిడ్డుగా ఉన్నా కూడా చుండ్రు వస్తుంది. ఈ సమస్య దూరమయ్యేందుకు ఏమేం చేయొచ్చో ఇప్పుడు చూద్దాం.

మెంతులు.. మెంతులు చుండ్రు తగ్గేందుకు మెంతులు బాగా ఉపయోగపడతాయి. దీని వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. పైగా జుట్టు పెరుగుతుంది. దీని వల్ల అదనపు నూనెని దూరమవుతుంది.



ఆలివ్ ఆయిల్.. జుట్టుని కాపాడడంలో ఆలివ్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఆలివ్ ఆయిల్ జుట్టుని పెరిగేలా చేస్తుంది. జుట్టుకి అవసరమైన మాయిశ్చరైజ్‌ని అందిస్తుంది. జుట్టుని పెరిగేలా చేస్తుంది. ఆలివ్ ఆయిల్ జుట్టుకి మెరుపు తీసుకొచ్చి హెల్దీగా చేస్తుంది.

పెరుగు.. చుండ్రుని దూరం చేయడంలో పెరుగు కూడా బాగా పనిచేస్తుంది. జుట్టుని హెల్దీగా చేస్తుంది. పెరుగులోని ఎన్నో పోషకాలు జుట్టు కుదుళ్ళని మెరుగ్గా చేస్తుంది. మంచి పోషణని అందించి జుట్టు పెరుగుదలకి హెల్ప్ చేస్తుంది. ఇందులో ఇందులోని లాక్టిక్ యాసిడ్ జుట్టు పెరుగుదలకి చాలా మంచిది. ప్యాక్ కోసం.. ముందుగా మెంతులని తీసుకుని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పెరుగు, ఆలివ్ ఆయిల్ వేసి మిక్సీ వేయాలి. మాస్క్‌ని జుట్టు, తలకి అప్లై చేసి క్లీన్ చేసుకోండి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే ఫలితం ఉంటుంది. వీటి వల్ల కేవలం చుండ్రు సమస్య మాత్రమే కాదు. జుట్టుకి సంబంధించిన చాలా సమస్యలు కూడా దూరమవుతాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# టీతో వీటిని తింటే రక్తహీనత సమస్య..



ఫుల్ టెన్షన్‌లో ఉన్నప్పుడు ఓ టీ తాగితే మజానే వేరు. టీలోని కెఫిన్ బ్రెయిన్ పనులను ప్రేరేపిస్తుంది. అలసటని దూరం చేసి హ్యాపీ ఫీల్‌ని ఇస్తుంది. అయితే, తక్కువగా తాగడం మంచిది. అదే విధంగా, టీతో పాటు కొన్ని ఫుడ్స్ తీసుకోకపోవడమే మంచిది. దీని వల్ల అజీర్ణ సమస్యలు వస్తాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

ఫ్రోజెన్ ఫుడ్స్.. ఫ్రిజ్ నుంచి పెట్టిన ఫుడ్స్ కూడా తీసుకుని టీలు తాగడం అస్సలు మంచిది కాదు. ఐస్ క్రీమ్స్, బఠానీలు, స్వీట్ కార్న్ వంటి పదార్థాలు తీసుకోకపోవడం మంచిది. వీటికి కనీసం రెండు, మూడు గంటల గ్యాప్ ఇచ్చి టీ తీసుకోవాలి.



పిండి వస్తువులు..చాలా మందికి టీ తాగుతూ వేడి వేడి బజ్జీలు, బోండా, పకోడి వంటివి తినడం అలవాటు. కానీ, అది ఇబ్బందిగా మారుతుంది. వర్షం పడుతున్నప్పుడు ఇలా తీసుకోవడం చాలా మందికే ఇష్టం. కానీ, అస్సలు మంచిది కాదు. ఎప్పుడో ఓసారి అయితే పర్లేదు. ఇలా నూనెలో వేయించిన పదార్థాలు తీసుకుంటే పేగుల్లో పుండ్లు మొదలైన పేగు క్యాన్సర్ వంటి సమస్యలు వస్తాయి.



పెరుగు.. టీ తాగేటప్పుడు పెరుగుతో తయారైన ఫుడ్స్ తీసుకోవద్దు. కానీ, కొంతమందికి తిన్న తర్వాత టీ తాగడం అలవాటు ఉంటుంది. పెరుగు తిన్న వెంటనే టీ తీసుకోకపోతే మంచిది. ఎందుకంటే, పెరుగు తినడం వల్ల మన జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా ఉత్పత్తి అవుతుంది. టీ తాగితే ఆ మంచి బ్యాక్టీరియా నశించి సమస్య ఏర్పడుతుంది. దీంతో కడుపు ఉబ్బరం, నొప్పి వంటి సమస్యలు వస్తాయి.

పండ్లు.. సాధారణంగా ఆఫీస్‌లో జాబ్ చేసేవారు తమ బ్రేక్‌ఫాస్ట్ టైమ్‌లో పండ్లు తీసుకుంటారు. అలాంటి వారు టీ కూడా తీసుకుంటారు. ఇది అస్సలు మంచిది. వేడివేడి టీతో పండ్లని తీసుకోవద్దు. రెండూ శరీరంలోకి వెళ్ళినప్పుడు కడుపులో ఇబ్బంది తలెత్తుతుంది. ఉప్పగా, ఆమ్లంగా మారుతుంది. గుండెల్లో మంట వస్తుంది.



నిమ్మరసం.. నిమ్మరసం వంటి విటమిన్ సి ఫుడ్స్ టీతో కలిపి తీసుకోవద్దు. సిట్రిక్ ఆస్కార్బిక్ యాసిడ్ అనేది టీలోని కెఫిన్‌తో కలిసి జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీంతో ప్రేగు సంబంధిత సమస్యలు వస్తాయి. దీని కారణంగా అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. టీ తాగడానికి గంట ముందు, తర్వాత నిమ్మరసం, సిట్రిక్ ఫుడ్స్ తీసుకోవద్దు.

ఐరన్ ఫుడ్స్.. ఐరన్ ఫుడ్స్ ఆరోగ్యానికి మంచిదే కానీ, తిన్న గంటలోపే టీ తాగడం మంచిది. లేకపోతే, మీరు తినే ఫుడ్స్‌లో నుంచి ఐరన్ గ్రహించకుండా చేస్తుంది. మనకు తెలియకుండా చేసిన ఈ పని వల్ల శరీరంలో పోషకాలు లోపించి రక్తహీనత సమస్య కూడా వస్తుంది.



పసుపు.. టీ తాగేటప్పుడు పసుపు ఉన్న ఫుడ్‌ని తీసుకోవద్దు. పసుపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, ఇతర యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలో మంచి లాభాలను తీసుకొస్తాయి. దీంతో రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వులని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. అయితే, వాటిని టీతో తీసుకుంటే పసుపులోని గుణాలు పూర్తిగా నశించిపోతాయి. దాంతో పాటు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం వంటి సమస్యలొస్తాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# భోజనం తర్వాత తింటే బరువు పెరుగుతారు..





అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గాలనుకోవడం, బరువు తక్కువగా ఉన్నవారు పెరగాలనుకోవడం కామన్. కొంతమందికి ఏం తిన్నా బరువు పెరగారు. వారి షేప్ మారదు. చూడ్డానికి చాలా సన్నగా ఉండడం కూడా బాగోదు. అలా కాకుండా బరువు కాస్తా పెరగాలంటే నెయ్యి, బెల్లం కలిపి తినాలి.

నెయ్యి, బెల్లం.. నెయ్యి ఆరోగ్యానికి చాలా మంచిది. బెల్లంలో కూడా ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఈ రెండు కూడా స్వచ్ఛమైనవి కావాలి. ఇలా రెండింటిని కలిపి తీసుకుంటే జీవక్రియ పెరుగుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు. ఈ రెండింటిని కలిపి తీసుకోవచ్చు. జీర్ణ సమస్యలు ఉన్న వారు ఆవు నెయ్యి తీసుకోవడం మంచిది. గేదె పాలతో తయారైన నెయ్యి జీర్ణమవ్వడానికి చాలా టైమ్ పడుతుంది.





బెనిఫిట్స్.. బెల్లం, నెయ్యిలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఈ రెండు బాడీలో కొవ్వుని పెంచవు. కానీ, కండరాలని, ఎముకలని బలంగా చేస్తుంది. బాడీ మాస్‌ని పెంచుతాయి. మీ బాడీని బలంగా చేస్తాయి. చర్మ కణాలు.. ఈ రెండూ అటువంటి ఆహారాలు శరీరాన్ని లోపల నుండి ఆరోగ్యంగా చేస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే బాడీలోని హెల్దీ కణజాలాలు, చర్మకణాలు, వెంట్రుకలు, గోర్లని ఆరోగ్యంగా చేస్తాయి. దృష్టి సమస్యలు తగ్గేలా చేస్తాయి.

దేశీ ఆవుపాలతో తయారైన నెయ్యి.. ఆయుర్వేదం ప్రకారం, దేశీ ఆవుపాలతో తయారైన స్వచ్ఛమైన నెయ్యి బాడీలో రోగాలను పెంచే వాత, పిత్త అనే రెండు దోషాలను శాంతపరుస్తుంది. బెల్లం ప్రభావంలో వేడిగా ఉంటుంది. కానీ, వాడినట్లైతే, వేసవిలో శరీరాన్ని చల్లబరుస్తుంది. చలికాలంలో బాడీని వేడిగా మారుస్తుంది.



ఎలా తీసుకోవాలి.. ఓ చెంచా బెల్లం పొడి, ఓ చెంచా నెయ్యి తీసుకోండి. రెండింటిని బాగా కలపండి. ఆహారంతో కలిపి అయినా తీసుకోవచ్చు. తిన్న తర్వాత అయినా తీసుకోవచ్చు. సుమారు ఓ నెల పాటు ఇలా చెంచా బెల్లం, నెయ్యి కలిపి తీసుకుంటే మీరు అనుకున్న విధంగా బరువు పెరిగే అవకాశం ఉంది. తర్వాత మీరు కావాలనుకుంటే తినొచ్చు. లేదా మానేయొచ్చు. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# జుట్టుకు హెన్నా అప్లై చేస్తే.. ఎన్ని లాభాలో...?







లైఫ్‌స్టైల్ మార్పులు, ఒత్తిడి, కాలుష్యం, చెడు ఆహార అలవాట్ల కారణంగా చిన్నవయస్సులోనే జుట్టు తెల్లబడుతుంది. చాలామంది తెల్ల జుట్టును కవర్ చేయడానికి హెన్నా అప్లై చేస్తూ ఉంటారు. హెన్నా కేవలం తెల్ల జుట్టును కవర్ చేయడమే కాదు.. కేశపోషణకు తోడ్పడుతుంది. గోరింటాకు జుట్టు కుదళ్లను దృఢంగా మార్చడానికి, కండిషన్ చేయడానికి, పోషణ అందించడానికి సహాయపడుతుంది. జుట్టుకు హెన్నా అప్లై చేస్తే ఎలాంటి లాభాలు పొందవచ్చో ఈ స్టోరీలో చూద్దాం.

జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.. హెన్నాలోని యాంటీఆక్సిడెంట్లు హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తాయి. జుట్టుకు హెన్నా అప్లై చేస్తే.. ఒత్తుగా పెరుగుతుంది. ఈ యాంటీఆక్సిడైజింగ్ లక్షణాలు యూవీ కిరణాల నుంచి సూర్యరశ్మి కారణంగా జుట్టు రాలకుండా కాపాడతాయి. గోరింటాకు హెయిర్ ఫాలికల్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, స్కాల్ప్‌ను హెల్తీగా ఉంచుతుంది. ఇది క్రమంగా, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది.?



దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తుంది.. ఫ్రీ రాడికల్స్ ఉత్పత్తిలో అసమతుల్యత కారణంగా ఆక్సీకరణ ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది జుట్టు రాలడం, జుట్టు దెబ్బతినడం, విరగడం, చిన్నతనంలోనే జుట్టు నెరసిపోవడానికి కారణం అవుతుంది. హెన్నాలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి, ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడతాయి. మీ జుట్టుకు హెన్న అప్లై చేస్తే.. దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తాయి.

న్యాచురల్ కండీషనర్.. హెన్నా జుట్టు, స్కాల్ప్‌కు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఇది జట్టును లోతుగా శుభ్రపరుస్తుంది, తేమనందిచి, కండీషన్ చేస్తుంది. మీ జుట్టును పట్టుకుచ్చులా మారుస్తుంది. మీరు పొడి జుట్టుతో ఇబ్బంది పడుతుంటే.. హెన్నా అప్లై చేసుకోండి.

హెన్నాలోని యాంటీ ఫంగల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు దురద, చికాకును అదుపులో ఉంచుతాయి.

చుండ్రుకు చెక్ పెడుతుంది.. హెన్నాలోని యాంటీ ఫంగల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు దురద, చికాకును అదుపులో ఉంచుతాయి. చుండ్రు సమస్యను నివారిస్తాయి.?

జుట్టు రంగును మెరుగుపరుస్తుంది.. హెన్నా అనేది ఒక ప్రసిద్ధ సహజమైన హెయిర్ డై, ఇదిజుట్టు సహజ వర్ణద్రవ్యాన్ని మెరుగుపరుస్తుంది. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడకుండా రక్షిస్తుంది.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# భోజనం తర్వాత..









కొందరు భోజనం చేసిన వెంటనే.. తీవ్రస్థాయి శారీరక శ్రమలో పాల్గొంటారు. దీనివల్ల జీర్ణక్రియ ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతుంది. ఎందుకంటే, మన శరీరం శారీరక కార్యకలాపాల సమయంలో కండరాలకు రక్త ప్రవాహాన్ని పంపుతుంది, జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణ తక్కువగా ఉంటుంది. దీనివల్ల.. పొట్టలో అసౌకర్యం, తిమ్మిరి, జీర్ణక్రియ నెమ్మదిగా జరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. మీ భోజనం చేసిన తర్వాత.. కనీసం గంట గ్యాప్ ఇచ్చి వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

తిన్నవెంటనే.. తీవ్రమైన శారీరక శ్రమ వద్దు.. కొందరు భోజనం చేసిన వెంటనే.. తీవ్రస్థాయి శారీరక శ్రమలో పాల్గొంటారు. దీనివల్ల జీర్ణక్రియ ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతుంది. ఎందుకంటే, మన శరీరం శారీరక కార్యకలాపాల సమయంలో కండరాలకు రక్త ప్రవాహాన్ని పంపుతుంది, జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణ తక్కువగా ఉంటుంది. దీనివల్ల.. పొట్టలో అసౌకర్యం, తిమ్మిరి, జీర్ణక్రియ నెమ్మదిగా జరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. మీ భోజనం చేసిన తర్వాత.. కనీసం గంట గ్యాప్ ఇచ్చి వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

నీళ్లు ఎక్కువగా తాగొద్దు.. మన రోజుకు సరిపడా నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా అవసరం, కానీ భోజనం చేసిన వెంటెనే నీళ్లు ఎక్కువగా తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నీళ్లు తాగితే.. కడుపులోని యాసిడ్స్ డైల్యూట్ అవుతాయి. దీని కారణంగా, జీర్ణక్రియ ప్రక్రియపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది. మీరు భోజనానికి, అరగంట తర్వతా నీళ్లు తాగొచ్చని అంటున్నారు.

పడుకోవద్దు.. భోజనం చేసిన వెంటనే చాలా మందికి పడుకునే అలవాటు ఉంటుంది. దీని కారణంగా అసౌకర్యం, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు ఎదురువుతాయి. ఇది జీర్ణక్రియ ప్రక్రియకు అతరాయం కలిగిస్తుంది. తిన్న తర్వాత కనీసం గంట పాటు పడుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. జీర్ణాశయం ద్వారా..ఆహారాన్ని మరింత ప్రభావవంతంగా తరలించడంలో గురుత్వాకర్షణ సహాయం చేస్తుంది. ఇది కడుపు యాడిస్స్.. అన్నవాహికలోకి తిరిగి ప్రవహించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ రాకుండా నివారిస్తుంది. తిన్న తర్వాత పడుకుంటే.. త్వరగా బరువు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.?

కాఫీ, టీ వద్దు.. కొంతమంది భోజనం చేసిన తర్వాత.. కాఫీ, టీ తాగుతుంటారు. కెఫిన్ పోషకాల శోషణను అడ్డుకుంటుంది, ముఖ్యంగా కాల్షియం, ఐరన్ శోషణపై ప్రభావం చూపుతుంది. భోజనం చేసిన గంట తర్వాత కానీ కాఫీ, టీ తాగకూడని నిపుణులు అంటున్నారు.

నోటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు.. తిన్న తర్వాత కచ్చితంగా బ్రష్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. ఆహార కణాలు మీ దంతాల మీద, వాటి మధ్య ఖాళీలలో మిగిలిపోయినప్పుడు, అవి కావిటీస్, చిగుళ్ల వ్యాధికి దారి తీస్తుంది. మీ నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బ్రషింగ్, ఫ్లాసింగ్ వంటి పద్ధతులను ఫాలో అవ్వండి. బ్రషింగ్ ఆహార అవశేషాలను తొలగిస్తుంది, ఫలకం ఏర్పడకుండా సహాయపడుతుంది.

గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# గ్రీన్ క్లే మాస్క్ వాడితే...





గ్రీన్ క్లే మాస్క్, గ్రీన్ స్టిక్ అని ఫుల్ పాపులర్ అవుతున్న మాస్క్‌ని వాడేందుకు చాలా మంది ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. నిజంగా దీనిని వాడితే లాభాలు ఉంటాయా. ఎలాంటి చర్మ సమస్య లున్నవారు ఈ క్లే మాస్క్ వాడొచ్చు. పూర్తి వివరాలు తెలుసుకోండి. మొటిమలు, మచ్చలు.. క్లే మాస్క్ అంటేనే చర్మానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల చర్మంపై ఉన్న చాలా సమస్యలు దూరమవు తాయి. అందులో ఈ గ్రీన్ క్లే మాస్క్ కూడా ఒకటి. దీనిని వాడడం వల్ల చర్మంపై ఉన్న మురికి, టాక్సిన్స్ దూరమైపోతా యి. ఇక మొటిమలు, మచ్చలు తగ్గడానికి కూడా చాలా మంచిది.

ఎక్స్‌ఫోలియేషన్.. చర్మానికి రెగ్యులర్‌గా ఎక్స్‌ఫోలియేషన్ చేయడం మంచిది. దీని వల్ల చర్మంపూ ఉన్న నూనె ఉత్పత్తి తగ్గుతుంది. జిడ్డు చర్మం, మొటిమలు వంటి సమస్యలు ఉన్నవారు ఈ క్లే మాస్క్ వాడడం చాలా మంచిది. గ్రీన్ క్లే మాస్కో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీనిని వాడడం వల్ల చర్మ వాపు తగ్గించి తాజాగా కనిపించేలా చేస్తుంది. చాలా మందికి ముడతలు, వలయాలు వంటి సమస్యలు ఉంటాయి. ఈ మాస్క్ వాడడం వల్ల చాలా వరకూ ఆ సమస్యలు తగ్గి చర్మం తాజాగా యవ్వనంగా మారుతుంది.

కాంతివంతంగా..

చర్మం కాంతివంతంగా మార్చడంలో గ్రీన్ క్లే మాస్క్ హెల్ప్ చేస్తుంది. దీనిని రెగ్యులర్‌గటా వాడితే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. పడుకునే ముందు ఈ మాస్క్ వాడడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. మాయిశ్చరైజర్.. గ్రీన్ క్లే అనేది ఓ సహజ మాయిశ్చరైజర్. దీనిని వాడడం వల్ల ముఖం హైడ్రేట్ అవుతుంది. చర్మం మృదువుగా కూడా మారుతుంది. రెగ్యులర్‌గా వాడడం మంచిది.

సన్‌స్క్రీన్.. గ్రీన్ క్లే అనేది నేచురల్ సన్‌స్క్రీన్. దీన్ని రోజూ వాడడం వల్ల మీ చర్మాన్ని యూవీ రేస్ నుంచి కాపాడుకోవచ్చు. సో, రెగ్యులర్‌గా వాడితే చాలా లాభాలు ఉన్నాయి. కాబట్టి, హ్యాపీగా వాడొచ్చు. అలర్జీ.. ఈ గ్రీన్ క్లే మాస్క్‌ని వాడిత అలర్జీల సమస్య చాలా వరకూ తగ్గుతుంది. దీని వల్ల హ్యాపీగా దీనిని వాడుకోవచ్చు. అయితే, ముందుగా చర్మాన్ని క్లీన్ చేసుకుని వాడాలి. అదే విధంగా, ఈ మాస్క్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడం మరువొద్దు. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# అటు షూటింగ్, ఇటు ఎడిటింగ్..



రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా మూవీ 'పెద్ది' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివరాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. సినిమా సగం పూర్తయిందని, వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. షూటింగ్, ఎడిటింగ్ ఒకేసారి చేస్తూ, అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడానికి చిత్ర యూనిట్ కృషి చేస్తోంది. త్వరలో మొదటి పాటను విడుదల చేయనున్నారు.

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ యాక్టర్ శివరాజ్ కుమార్ పవర్‌ఫుల్ రోల్ ప్లే చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పుడు ఓ కీలక అప్డేట్ అందించారు.

'పెద్ది' సినిమాని వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాడానికి సన్నాహాలు చేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే షూటింగ్ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. సినీ కార్మికుల సమ్మె కారణంగా కొన్ని రోజులు బ్రేక్ తీసుకున్న టీమ్. మళ్లీ బిజీ అయిపోయింది. ఓవైపు చిత్రీకరణ చేస్తూనే, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఏ రోజు షూట్ చేసిన ఫుటేజీని ఆరోజే ఎడిటింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది.

"పెద్ది ఎడిటింగ్ ప్రాసెస్ జరుగుతోంది. ఒకేసారి షూటింగ్, ఎడిటింగ్ చేస్తూ చిత్ర బృందం 24 గంటలూ పనిచేస్తోంది. సినిమా నిర్మాణం సగం పూర్తయింది" అని మేకర్స్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'వర్క్ లో కీ క్రాఫ్ట్స్ మెన్' అంటూ ఈ సందర్భంగా ఓ ఫోటోని కూడా షేర్ చేశారు. ఇందులో డైరెక్టర్ బుచ్చిబాబుతో పాటుగా సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి కనిపిస్తున్నారు

# 'అఖండ 2' రిలీజ్ ఎప్పుడో..


నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ హీరో – డైరెక్టర్ కాంబో ఇది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాలు సాధించాయి. దీంతో ప్రస్తుతం ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దసరా స్పెషల్ గా థియేటర్లలోకి వస్తుందనుకున్న ఈ సినిమా పోస్ట్ పోన్ అయింది. విడుదల వాయిదా పడటానికి కారణమేంటో బాలయ్య వెల్లడించారు. అంతేకాదు మళ్లీ రిలీజ్ ఎప్పుడో ప్రకటించారు.

'అఖండ 2' సినిమాని సెప్టెంబర్ 25వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని మేకర్స్ అప్పుడెప్పుడో ప్రకటించారు. దసరా స్లాట్ ని బుక్ చేసుకున్న ఫస్ట్ మూవీ ఇదే. కానీ అదే తేదీకి పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమాని షెడ్యూల్ చేయడంతో అఖండ సీక్వెల్ వెనక్కి తగ్గే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పిన సమయానికే వస్తుందని టీమ్ చెప్పుకుంటూ వచ్చింది. అయితే చివరకు విడుదల వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పోటీకి భయపడే పోస్ట్ పోన్ చేసుకున్నారని పవర్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. అయితే బాలయ్య మాత్రం మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కారణంగానే సినిమా వాయిదా పడినట్లు చెబుతున్నారు.



సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న బాలకృష్ణ.. ఇటీవల నిమ్మకూరుకు వెళ్లి తన తల్లిదండ్రులు ఎన్టీఆర్ – బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తన సినిమాల గురించి బాలయ్య మాట్లాడుతూ.. "అఖండ–2 రాబోతోంది. సెప్టెంబర్ 25న రావడం లేదు. డేట్ త్వరలోనే చెప్తాం. డిసెంబర్ మొదటి వారంలో వస్తుంది. ఈ సినిమా కోసం తనకిచ్చిన టైమ్ సరిపోదన్నాడు థమన్. మొదటి భాగానికే సబ్ వూఫర్స్ పేలిపోయాయి. ఇక ఈ సినిమా ఎలా ఉంటుందో ఆలోచించండి. అఖండకు రెట్టింపు కాదు, దానికి 50 ఇంతలు ఉంటుంది. మంచి ఉద్దేశ్యంతో సినిమా తీశాం" అని అన్నారు.

# టార్గెట్ అన్ని రూ.వేల కోట్లా?





తెలుగు సినిమాకి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి . 'బాహుబలి' సిరీస్‌తో పాన్ ఇండియా రేంజులో మెరిసిన ఆయన 'ఆర్ఆర్ఆర్'తో ఆస్కార్ రేంజుకి చేరుకున్నాడు. ఇప్పటివరకు కెరీర్లో ఓటమి ఎరుగని రాజమౌళి, ప్రస్తుతం మహేశ్‌బాబుతో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫారెస్ట్ అడ్వంచర్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఆఫ్రికా దేశాల్లోని అడవుల్లో జరుగుతోంది. ఈ సందర్భంగా కెన్యా దేశ మంత్రి ముసాలియా ముదావాదిని రాజమౌళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదావది ఈ చిత్రం గురించి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. 120 కంటే ఎక్కువ దేశాల్లో విడుదల కానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా వంద కోట్ల మంది ప్రేక్షకులకు చేరువ కానుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే 'SSMB29' గురించి ఓ ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. ఈ మూవీ టార్గెట్ రూ.10వేల కోట్ల అని తెలుస్తోంది. ఇప్పటివరకు తెలుగు ప్రేక్షకులకి పాన్ ఇండియా అనే మాటే తెలుసు. ఈ చిత్రం ద్వారా రాజమౌళి పాన్ వరల్డ్‌ని పరియం చేయనున్నాడు. కెన్యా మంత్రి చెబుతున్నట్లు ఈ చిత్రం 100 కోట్ల మందికి చేరువ అయ్యిందంటే టిక్కెట్‌కి కనీసం 100 రోజులు వేసుకున్నా రూ.10వేల కోట్ల రావడం గ్యారంటీ అని చెప్పొచ్చు. ఇదే నిజమైతే 'SSMB29' హాలీవుడ్ చిత్రాలనే దాటేసేలా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ సుమారు రూ.1200 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఇప్పటివరకు ఈ స్థాయిలో తెరకెక్కుతోన్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.

రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సిరీస్ చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా రూ.2500 కోట్లకు పైగా వసూలు చేసింది. అలాగే 'ఆర్ఆర్ఆర్' మూవీ రూ.1300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఈ రెండు సినిమాల బడ్జెట్ రూ.500 కోట్లలోపే ఉండటం గమనార్హం. పైగా అవన్నీ పాన్ ఇండియా భాషల్లో కేవలం కొన్ని దేశాల్లోనే రిలీజ్ అయ్యాయి. అయితే ఇప్పుడు యూనివర్సల్ కాన్సెప్ట్‌తో రూ.1200 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న 'SSMB29' చిత్రాన్ని 120 దేశాల్లో 100 కోట్ల మంది చూసేలా రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాడు.

రాజమౌళి ప్లాన్ వర్కౌట్ అయితే రూ.10వేల కోట్ల టార్గెట్ పెద్ద కష్టమేమీ కాదని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ ప్రాజెక్టును గ్లోబల్‌గా ప్రమోట్ చేయడానికి హాలీవుడ్ ప్రముఖ ఏజెన్సీలతో రాజమౌళి ఒప్పందం చేసుకున్నారు. ప్రచార కార్యక్రమాల నుంచి రిలీజ్ అయ్యేంత వరకు అన్ని పనులు అంతర్జాతీయ స్థాయిలో చేపట్టనున్నారు. మొత్తానికి ఒక తెలుగు చిత్రం ద్వారా రాజమౌళి హాలీవుడ్‌కి వణుకు పుట్టించడం ఖాయమని అంటున్నారు.



# 'ఓజీ'పై అదిరిపోయే అప్‌డేట్


పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ' ఓజీ '. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహించాడు. 'రన్ రాజా రన్', 'సాహో' చిత్రాలతో మెప్పించిన సుజీత్‌ఈ మూవీలో పవన్‌ని ఎలా చూపిస్తాడోనని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ విలన్‌రోల్ పోషిస్తున్నాడు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఫస్ట్‌లుక్, గ్లింప్స్, టీజర్లకు అనూహ్యమైన రెస్పాన్స్ రాగా.. ఈ మూవీ నుంచి ప్రతి అప్‌డేట్ ఫ్యాన్స్‌కి కిక్కిస్తోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్ మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు కాగా గత రికార్డులన్నింటినీ చెరిపేస్తూ టిక్కెట్స్ భారీగా సేల్ అవుతున్నాయి.

రిలీజ్ దగ్గర పడుతున్న కొద్దీ 'ఓజీ'కి సంబంధించి అదిరిపోయే అప్‌డేట్లు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా వినిపిస్తోన్న న్యూస్ ప్రకారం పవన్ కళ్యాణ్ ఇందులో డ్యుయెల్ రోల్‌లో కనిపించనున్నాడట. ఇందులో ఒకటి గ్యాంగ్‌స్టర్ రోల్ కాగా.. మరొకటి ఎమోషనల్‌గా సాగే పాత్రట. పవన్ కళ్యాణ్ తన కెరీర్లో ఇప్పటివరకు ద్విపాత్రాభినయం చేయలేదు. దీంతో ఈ న్యూస్ ఇప్పుడు వైరల్ అవుతోంది. పవన్ నిజంగా డ్యుయెల్ రోల్ చేస్తే 'ఓజీ'పై మరింత హైప్ క్రియేట్ కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. అదేరోజు నందమూరి బాలకృష్ణ 'అఖండ 2' రిలీజ్ కావాల్సి ఉండగా వాయిదా పడింది. దీంతో సింగిల్‌గానే రానుండటం 'ఓజీ'కి కలిసి రానుంది. నిజానికి 'ఓజీ' మూవీ ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉంది. అయితే పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో షూటింగ్ ఆలస్యం కావడంతో సినిమా పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. మొత్తానికి పవన్ వీలు చూసుకుని షూటింగ్ పూర్తి చేయడంతో మేకర్స్ ఊపిరి పీల్చుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నింటికీ శరవేశంగా పూర్తిచేసి సెప్టెంబర్ 25న రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'హరిహర వీరమల్లు'తో ఫ్యాన్స్‌ని నిరాశపరిచినా పవన్ కళ్యాణ్.. 'ఓజీ'తో ఫుల్ మీల్స్ పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలున్నాయి.

# మురుగదాస్‌ని ఆకాశానికెత్తేస్తోన్న కోలీవుడ్

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగ దాస్‌కి తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. ఆయన తీసిన 'గజిని' మూవీకి టాలీవుడ్ ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టడ ంతో ఆ వెంటనే చిరంజీవితో 'స్టాలిన్' మూవీ తీసే ఛాన్స్ కొట్టేశారు. ఆ చిత్రం యావరేజ్‌గా నిలిచినా మెగా ఫ్యాన్స్‌కి మాత్రం తెగ నచ్చేసింది. 'గజిని' రీమే క్‌తో బాలీవుడ్‌లోనూ బ్లాక్‌బస్టర్ అందు కున్నాడు. ఆ తర్వాత సెవెన్త్ సెన్స్, తుపాకీ చిత్రాలతో మరింత స్టార్‌డమ్ వచ్చినా అక్కడి నుంచే ఆయన డౌన్‌ఫాల్ మొదలైంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ఎంతో నమ్మకంతో ఛాన్స్ ఇవ్వగా 'స్పైడ‌ర్'తో నిరాశ పరిచాడు. ఆ చిత్రం డిజా స్టర్ కావడంతో టాలీవుడ్, కోలీవుడ్‌లో ఆయన్ని పట్టించుకునేవారే కరువయ్యారు.

దీంతో రూటు మార్చి బాలీవుడ్‌కి వెళ్లిన ఆయన సల్మాన్‌ఖాన్, రష్మిక మందానా జంటగా



'సికిందర్' తెరకెక్కిం చాడు. ఎన్నో అంచనాల మధ్య ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. మురుగదాస్‌పై బాలీవుడ్ తీవ్రంగా మండిపడింది. తనపై వచ్చిన ఆరోపణ లపై మురుగదాస్ ఘాటుగానే స్పందించారు. ' ఈ స్టోరీ నా హృదయా నికి చాలా దగ్గరగా ఉన్నా నేను బాగా తీయలేకపోయాను. గజినీ రీమేక్ మూవీ అయినా బాగానే ఆడింది. సికిందర్ స్ట్రయిట్ సినిమా. కానీ అక్కడ నాకు కమాండింగ్ యూనిట్ లేకుండా పోయి ంది. నేను ముందుగా అనుకున్న కథని మార్చేశారు. అందువల్లే సికిందర్ వైఫల్యానికి నేను బాధ్యత వహించను' అని చెప్పుకొచ్చారు.



# నాగ చైతన్య 16 ఏళ్ల సినీ ప్రయాణం..

లెజండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు మనవడిగా, కింగ్ నాగార్జున కొడుకుగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు నాగ చైతన్య. 'జోష్' అనే సినిమాతో హీరోగా పరిచయమయ్యారు. దిల్ రాజు నిర్మాణంలో వాసు వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం 2009 సెప్టెంబర్ 5వ తేదీన విడుదలైంది. అంటే ఈ సినిమా వచ్చి నేటికి పదహారేళ్లు గడిచిపోయింది. టాలీవుడ్ లో చైతూ 16 ఏళ్ల సినీ కెరీర్ పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానులు, నిర్మాణ సంస్థలు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేస్తున్నారు. అక్కినేని నాగచైతన్య తన 16 ఏళ్ల కెరీర్ లో 23 సినిమాల్లో నటించారు. ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ తో వచ్చినప్పటికీ, స్క్రిప్ట్ సెలక్షన్ లో వైవిధ్యం చూపిస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. అభిమానులు యువసామ్రాట్ అని పిలుచుకునే స్థాయికి చేరుకున్నారు. చైతూ ప్రస్తుతం కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో NC 24 అనే వర్కింగ్ టైటిల్ తో ఓ సినిమా చేస్తున్నారు. ఇదొక పాన్ ఇండియా మూవీ. ఇప్పటికే రిలీజైన మేకింగ్ వీడియో ఆకట్టుకుంది. తాజాగా సరికొత్త పోస్టర్ ను పంచుకున్నారు. "16 సంవత్సరాల ఛార్మ్. 23 అద్భుతమైన సినిమాలు. ఈ ప్రత్యేక మైలురాయికి చేరుకున్నందుకు మా హీరో నాగ చైతన్యకి అభినందనలు. మీ జర్నీలో భాగమైనందుకు గర్వంగా ఉంది. NC 24 మ్యాజికల్ వరల్డ్ ను చూపించడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. షేర్ చేసిన పోస్టర్ లో చైతన్య గుహల మధ్య స్పార్కింగ్ లైట్ పట్టుకొని నిలబడి ఉన్నారు. సెటప్ అంతా చూస్తుంటే అతను దేని కోసమో అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'వృష కర్మ' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లుగా టాక్ నడుస్తోంది. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# అక్కినేని హీరోతో మరోసారి మీనాక్షి

సినీ ఇండస్ట్రీలో అదిగో పులి అంటే అదిగో తోక అనే బ్యాచ్ ఎక్కువగా ఉంటారు. ఎవరైనా హీరో హీరోయిన్లు వరుస చిత్రాల్లో నటించినా, ఎక్కడైనా రెండు మూడుసార్లు కనిపించినా వాళ్లిద్దరి మధ్య ఏదో రిలేషన్ ఉందని పుకార్లు సృష్టిస్తుంటారు. బాలీవుడ్‌తో పోలిస్తే టాలీవుడ్‌లో ఇలాంటి రూమర్స్ తక్కువే అయినా కొందరు దీనికి బలవుతుంటారు. హీరో సుశాంత్ , మీనాక్షి చౌదరి మధ్య ఏదో నడుస్తోందని కొన్నాళ్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. వీళ్లిద్దరు తరుచూ కలుస్తుంటారని, త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నారని కొంతకాలంగా వార్తలొస్తున్నాయి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షికి ఆ మూవీ హీరో అయిన సుశాంత్‌తో మంచి స్నేహం ఉంది. ఆ తర్వాత సుశాంత్ హీరో నుంచి క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారిపోగా మీనాక్షి మాత్రం వరుస ఆఫర్లతో క్రేజ్ తెచ్చుకుంది. ఆమె కెరీర్లోనూ ఎన్నో ఫ్లాపులున్నా 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ అందుకుంది. అయితే ఈ చిత్రం తర్వాత కూడా ఆమె కెరీర్ స్పీడ్ అందుకోలేదు. సుశాంత్‌తో తనకున్న బంధంపై వచ్చే రూమర్లను మీనాక్షి చాలాసార్లు ఖండించింది. తామిద్దరం మంచి ఫ్రెండ్స్ మాత్రమేనని, అంతకుమించి ఏమీ లేదని చెప్పినా రూమర్స్ మాత్రం ఆగలేదు.

తాజాగా సుశాంత్‌తో ఎయిర్‌పోర్టులో కనిపించింది మీనాక్షి చౌదరి. ఇద్దరు చాలా క్లోజ్‌గా మాట్లాడుకుంటూ నడుస్తోన్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో మీనాక్షి చౌదరి తన ముఖానికి మాస్క్ వేసుకొని హ్యాండ్ బ్యాగ్‌తో కనిపించగా.. సుశాంత్ లగేజ్ ట్రాలీతో పాటు మరో బ్యాగ్ చేత్తో పట్టుకుని నడుస్తున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దీంతో వీరిద్దరి గురించి మళ్లీ పుకార్లు షికారు చేస్తున్నాయి. మరి ఇప్పుడైనా ఈ జంట తమ మధ్యనున్న రిలేషన్ గురించి మరోసారి క్లారిటీ ఇస్తారా.. లేదా మీకు తోచినట్లు ఊహించుకోండని పట్టించుకోవడం మానేస్తారా చూడాలి.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌కి మీనాక్షికి లక్కీగా మారిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ నుంచి వచ్చిన 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్' చిత్రాల్లో ఆమె నటించింది. ముఖ్యంగా లక్కీ భాస్కర్‌లో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఆమె చేతిలో నవీన్ పోలిశెట్టితో 'అనగనగా ఒక రాజు' చిత్రంలో నటిస్తోంది. ఈ మధ్య కాస్త గ్యాప్ తీసుకున్న జపాన్ వెళ్లిన ఈ బ్యూటీ అక్కడి దిగిన ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో షేర్ చేసింది. తాజాగా ఎయిర్‌పోర్టులో సుశాంత్‌తో కనిపించి మరోసారి గాసిప్స్‌కి ఊతమిచ్చింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,